నమస్తే తెలంగాణ


డోర్నకల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గార్ల: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పెద్దవంగర: బతుకమ్మలతో తరలివెళ్తున్న ప్రజాప్రతినిధులు, మహిళలు

- ఊరూరా 'సద్దుల' సంబురాలు
- తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు
- ఆలయాలు, చెరువు కట్టల వద్ద ఆడిపాడిన ఆడబిడ్డలు
- డీజే పాటలకు కోలాటాలు, నృత్యాలు చేసిన మహిళలు
- చెరువుల్లో నిమజ్జనం చేసి.. ప్రసాదాల పంపిణీ
- సంబురాల్లో పాల్గొన్న మంత్రి, ఎంపీ, జడ్పీ చైర్‌పర్సన్

# పూల సింగిడి


కురవి, చిన్నగూడూరులో బతుకమ్మతో యువతులు, చిన్నారులు


నెల్లికుదురు: పెద్దచెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


దంతాలపల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మహబూబాబాద్ రూరల్: నిజాం చెరువులో బతుకమ్మ నిమజ్జనం


నర్సింహులపేట: కొమ్ములవంచలో బతుకమ్మలతో తరలివెళ్తున్న మహిళలు, చిన్నారులు

నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 22: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో తుది ఘట్టం అంగరంగ వైభవంగా జరిగింది. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. చివరి రోజు ఊరూరా సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఆదివారం ఉదయాన్నే ఉపవాస దీక్షలతో తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మలను పేర్చి, గౌరమ్మకు 9 రకాల నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం డప్పుచప్పుళ్లు, డీజే సౌండ్స్‌తో ఆలయాలు, చెరువు కట్టల వద్దకు వెళ్లారు. అక్కడ బతుకమ్మలను ఒకచోట ఏర్పాటు చేసి ఉత్సాహంగా కోలాటాలు, నృత్యాలు చేస్తూ ఆడి పాడారు. అనంతరం చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. అవాయినాలు ఇచ్చిపుచ్చుకొని తొమ్మిది రకాల ప్రసాదాలను పంచిపెట్టారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మహిళలు ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాసరెడ్డి నివాసంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్‌పర్సన్ బిందు స్థానిక మహిళలతో కలిసి సద్దుల బతుకమ్మను పేర్చారు. మున్సిపాలిటీలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం, రామచంద్రపురం కాలనీ, ఆర్టీసీ బస్టాండ్, రామాలయం, పలు కాలనీల్లో మహిళలు బతుకమ్మలతో ఆట పాటలతో అలరించారు. అనంతరం నిజాం చెరువులు నిమజ్జనం చేశారు. మరిపెడ మండలం అనేపురం గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఇల్లందులో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడి పాడారు.


దంతాలపల్లి: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు




గూడూరు: బతుకమ్మలలో వెళ్తున్న మహిళలు


మహబూబాబాద్ రూరల్: ఎన్టీఆర్ స్టేడియానికి వెళ్తున్న మహిళలు


మరిపెడ: బీచ్‌రాజుపల్లిలో బతుకమ్మతో వెళ్తున్న మహిళలు


తొర్రూరు: మాటేడులో భారీ బతుకమ్మతో వెళ్తున్న మహిళలు


గూడూరులో బతుకమ్మలతలో వెళ్తూ..